# పండుగ వాతావరణాన్ని సంతరించుకున్న ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ



**బనగానపల్లెరూరల్, జూలై 1, ప్రభాతవార్త:** తేదేపా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సూపం "సిక్స్ పథకాల్లో భాగంగానే అమలుచేసిన ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సోమవారం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు పట్టణంలోని స్థానిక తెలుగుపేట ఆవరణంలోని గంగమ్మ గుడి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి అక్కడికి చేరుకోగానే స్థానిక తేదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్ధన "రెడ్డి తానే స్వయంగా పెన్షన్లను వృద్ధులకు, వితంతువులు, వికలాంగులకు అందజేశారు. సూపర్‌సిక్స్ పథకంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల రూ.4వేల పెన్షన్‌తోపాటు మూడు నెలల బోనస్‌తో కలిపి మొత్తం రూ.7వేలు అందజేశారు. దీంతో పెన్షన్ లబ్దిదారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం పెన్షన్లను రూ.4వేలకు పెంచి తమ ఇంటి వద్దకు పెన్షన్లను అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అదే విధంగా రూ.4వేల పెన్షన్‌తోపాటు మూడు నెలల బోనస్‌తో కలిపి రూ.7వేలు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కూటమి విజయం ప్రజా విజయమని మంత్రి అన్నారు. కావునా ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. అలాగే మండలంలోని యనకండ్ల గ్రామంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రోయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమానికి హాజరై వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నాగరాజు, తేదేపా నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగలా ఎన్టీఆర్ భరోసా..
# సామాజిక పింఛన్ల పంపిణి

**- ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచిన ఘనత టీడీపీదే**
**- న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రమంతా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమం పండుగలా నిర్వహిస్తున్నామని, చెప్పిన మాట ప్రకారం రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల టౌన్ 10వ వార్డులో లబ్దిదారుకు స్వయంగా పింఛన్ మంత్రి అందజేశారు. ఈసందర్భంగా 10వ వార్డు ఇంచార్జ్ గోవిందనాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్పనసెంటర్, బైర్మల్ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు స్వయంగా పింఛన్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ పంపిణిచేసి నప్పుడు లబ్దిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందన్నారు. రూ.200 వున్న పెన్షన్ రూ.1000లు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అదేవిధంగా రూ.1000లు ఉన్న పెన్షన్ రూ.2000 వేలు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదే అన్నారు. గత ప్రభుత్వంలో రూ,2 వేలు ఉన్న పెన్షన్ 3 వేలు పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని ఏటా రూ.250ల పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని నేడు మా అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం రూ.3 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల రూ.1000ల చొప్పున మొత్తం కలిపి రూ.7 వేలు పంపిణి చేశామన్నారు. అలాగే నంద్యాలలోని అన్నివార్డులలో అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్దిదారులకు పెన్షన్ అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారు లకు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# పెన్షన్..టెన్షన్..టెన్షన్..!



**కోసిగి, జూలై 1, ప్రభాతవార్త** గతంలో ఇస్తున్న రూ.3వేల పింఛన్‌కు గానూ కూటమి ప్రభుత్వం దానిని రూ.4 వేలకు పెంచి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబందించిన రూ.3వేలతో ప్రస్తుత పింఛన్‌ను రూ.4వేలు కలిపి మొత్తం రూ.7వేల నగదును ఇచ్చేందుకు తెలుగు తమ్ముళ్ల మధ్య తగవు జరిగింది.. ఇందులో భాగంగా సోమవారం కోసిగిలోని కడపాలెం వీదిలోని మారెమ్మ దేవత గుడి వద్ద ఆదిఆంధ్ర పాఠశాల సమీపంలో పింఛన్ పంపిణీకి సంబందించి ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తిక్కారెడ్డి వర్గీయులు క్లస్టర్ ఇంచార్జ్ భరత్వాజ శెట్టి, అదే ప్రాంతానికి చెందిన ఎంపీటీసీ రాజు, ఎస్సీ సెల్ నాయకులు మారెప్ప, మహిళా విభాగం నాయకురాలు నాడిగేని నరసమ్మ, రూతమ్మ, కొండనగేని వీరారెడ్డి, సరోజమ్మలు వృద్దులతో కలసి చిత్రపటానికి పాలభిషేకం చేస్తుండగా ఎంఎల్ఎ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి వర్గీయులు ముత్తారెడ్డి తరుపున సొట్టయ్య మరి కొంతమంది అక్కడికి చేరి వారు చేస్తున్న పనికి మధ్యలో జోక్యం చేసుకుని తమకు తెలియకుండా ఎలా పింఛన్‌ను పంపిణీ చేస్తారని నిలదీసారు.. దీంతో ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరిగింది..అరుపులు కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది..దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది..ఈ తోపులాటలో అక్కడే కుర్చిపై పెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటం కింద పడిపోయి చిధ్రమయింది..ఈ చిత్రపటం గురించి పట్టించుకోకుండా మేమే పెన్షన్ పంపిణీ చేయాలని జరుగుతున్న కార్యక్రమాన్ని నిలుపుదల చేసేందుకు ప్రయత్నించారు.. ముఖ్యంగా రాఘవేంద్రరెడ్డి ఓడిపోవడానికి కారణమైన మీరేఈ పెన్షన్లు ఎలా పంచుతారని అడ్డుపడడంతో ఒక్కసారిగా ఇరు వర్గీయుల మధ్య..

• వివరాలు 2లో



- సామాజిక పెన్షన్ పంపిణీలో తమ్ముళ్ల తన్నులాట..
- మేమే పంచాలి..లేదు.. మేమే పంచాలి..
- రెండు వర్గాలుగా విడిపోయిన తెలుగు తమ్ముళ్లు..
- తోపులాటలో సీఎం చంద్రబాబు చిత్రపటం చిద్రం..
- జిల్లా ఇంచార్జీ తిక్కారెడ్డి ద్వారా సీఎంకు ఫిర్యాదు చేస్తామన్న ఒక వర్గం..

సామాజిక పెన్షన్‌ల పంపిణీలో టెన్షన్(ఉద్రిక్తత)-చోటు చేసుకుంది..తెలుగు తమ్ముళ్ల మధ్య భగ్గుమన్న విబేధాలు..రెండు వర్గాలుగావిడిపోయి పెన్షన్‌లు పంపిణీ చేసేందుకు మేమేంటే మేము అంటూ పరస్పరం వాదులాడుకున్నారు.. దీంతో పెన్షన్‌ల పంపిణి రసాబాసగా మారింది..కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో భాగంగావృద్ధులకు, వికలాంగులకు విధిగా పెన్షన్‌ను పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు జూలై 1వ తేదిన పెన్షన్‌ల పంపిణీనిచేపట్టేందుకు తెలుగు తమ్ముళ్లు సమాయత్తం కాగా ఇదే పార్టీలోని మరో వర్గానికి చెందిన కొంత మంది దీనిని అడ్డుకోవడంతోఆ ప్రాంతంలో కాస్తా ఉద్రిక్తత చోటు చేసుకుంది..

## శ్రీశైల మల్లన్నకు.. సోమవారం సేవలు





**శ్రీశైలంప్రాజెక్టు, జూలై01, ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు సోమవాం "సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణం లో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామి అమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండి రథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు, అర్చక స్వాములు, వేద పండింతులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణితో..
# లబ్ధిదారుల్లో సంతోషం



**కర్నూలు హాస్పిటల్, జూలై 1, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని 25వ వార్డు బిర్లాగడ్డలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పరిశ్రమలు, వాణిజ్య ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అదేశాల మేరకు పింఛన్లు పంపిణి చేసినట్లు తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తెలిపారు. పెన్షన్‌తీసుకున్న ప్రతి ఒక్కరు ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ బిటి నాయుడు, మున్సిపల్ కమిషనరు భార్గవ్ తేజ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కెవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే
# రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు, జూలై 1, ప్రభాతవార్త :** టిడిపి, జనసేన, బిజెపి కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. సోమవారం ఆలూరు పట్టణంలోని వాల్మీకుల ఆరాధ్యదైవమైన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తెదేపా జెండాను వీరభద్రగౌడ్ ఆవిష్కరించారు. ఆలూరు పట్టణంలోని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు రూ.7వేల పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ తెదేపా, జనసేన, బిజెపి కూటమితో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించిందన్నారు. ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా తెదేపా అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా పెన్షన్‌దారులకు నెలనెలా రూ.4వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం విధితమేనని అందులో భాగంగా వీరభద్రగౌడ్ ఆలూరు పట్టణంలోని వివిధ కాలనీలలో తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద, హాలహర్వి, చిప్పగిరి, దేవనకొండ, ఆస్పరి అన్ని మండలాల్లో వీరభద్రగౌడ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు అహర్నిషలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు పట్టణ తెదేపా నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఎంపిడిఓ, మండల డివిజన్ వార్డు అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ తెదేపా కూటమి నాయకులు, తెలుగు యువత, ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్, టిఎన్‌టియుసి నాయకులు, నందమూరి, నారా, బివిజి అభిమానులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పెన్షన్ పండుగ..!

**: జిల్లాలో 2,45,229 మంది లబ్ధిదారులకు రూ.167.35 కోట్ల లబ్ధి**
**: ఉదయం 6 గంటల నుండే పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ**
**: తొలిరోజే 100 శాతం పెన్షన్ లు పంపిణీ చేసే దిశగా దిశా నిర్దేశం**
**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జూలై 01, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో జూలై ఒకటవ తేదీన అర్హులైన 2 లక్షల 45 వేల 229 మంది వివిధ రకాల పెన్షన్ లబ్ధిదారులకు రూ.167.35 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక బుధవారపేట లోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన లక్ష్మీదేవి, రంగస్వామి, నాగమ్మ లకు వృద్ధాప్య పెన్షన్లు, ప్రమీలమ్మ, రామేశ్వరి లకు వితంతవు పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 1 వ తేది ఉదయం 6 గంటల నుండే జిల్లా అంతట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. 100 శాతం పెన్షన్ పంపిణీ ఈరోజే పూర్తి చేసే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల పింఛనుదారులలో 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్ దారులకు మొత్తం రూ.7000 పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.. మిగిలిన క్యాటగిరీలకు ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేస్తున్నమని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సచివాలయం సిబ్బందితో పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నామని, పెన్షన్ నగదు పంపిణీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాసిన సందేశం లేఖను కూడా లబ్దిదారులకు అందజేసే విధంగా సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. మండలాలలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షణ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మండలాల ఎంపిడిఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడమే ముఖ్యమంత్రి ఆశయం

**: పట్టణంలో వికలాంగులకు, వృద్దులకు పెన్షన్లు పంపిణి చేసిన ఎంఎల్ఏ**



**ఆత్మకూరు జూలై01, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నేరవేర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కొత్తపేట కాలనీలో, మండల పరిధిలోని నాగులూటి చెంచు గూడెంలో గిరిజనులకు, వృద్దులు, వికాలంగులకు నూతన పెన్షన్ కార్యక్రమంను పంపిణి చేశారు. ముందుగా రూ.4వేలు పెన్షన్ లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులకు ఎన్‌టిఆర్ పెన్షన్ కానుకను అమలు చేసి రూ.3వేల నుంచి రూ.4వేలు పంపిణి చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కిందని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వంలో వాలంటీరులు ఉంటేనే పెన్షన్ పంపిణి చేస్తారు అనే మాట ఎంత వరకు నిజమనేది తెలుగుదేశం ప్రభుత్వం అదికేవలం ఒకరోజులోనే నిరూపించిందని గుర్తు చేశారు. వాలంటరీ వ్యవస్థ లేకపోయిన పనిచేయించే సత్తా టిడిపి ప్రభుత్వంలో ఉందని వివరించారు. నియోజకవర్గంలో వైసిపి మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఓటమి భయం ఉండడంతో నమ్ముకున్న నాయకులను పార్టీ కార్యకర్తలను వదిలి వేళ్లిపోయారని విమర్శించారు. త్వరలోనే నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అవినీతి అక్రమాలను బయటపెట్టి కేసులు పెట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అద్యక్షులు జట్టి వేణుగోపాల్, పట్టణ "ప్రధాన కార్యదర్శి అబ్దులాపురంబాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు కలిముల్లా, జనసేనపార్టీ నాయకులు శ్రీరాములు, అరుణ్, 3వ వార్డు కౌన్సిలర్ యూనుస్, ఎంపిడిఓ మోహన్‌ప్రసాద్, రాజేంద్రా రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఎస్తేరయ్య, మున్సిపల్ సీనియర్ అకౌంటెంట్ రామ్‌ప్రసాద్, చెంచు గిరిజనులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# ఒకటో తారీకు వచ్చేసింది... సంతోషంగా ఉందా...

**- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**
**- ప్రజల కోసం పనిచేస్తాం ; మాండ్ర**



**మిడుతూరు, జూలై01, ప్రభాతవార్త;** పెన్షన్ల పంపిణీ పండగ వాతావరణం నెలకొంది. మండలకేంద్రమైన మిడుతూరులో నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు కాతా రామచంద్రారెడ్డిలు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ల పంపిణీ చేశారు. అంతకముందు మిడుతూరులో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు మాట్లాడుతూ మూడు నెలలకు సంబంధించిన రూ.వెయ్యితో పాటు పెంచిన మెయ్యితో కలిపి వివిధ రకాల పెంచిన పింఛన్ల నగదుతో అందరికీ ఒకటో తేదీన ఇళ్ల వద్దకు వచ్చి పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని సీఎం నారా చంద్రబాబునాయుడు మాట ఇస్తే మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హేళన చేస్తూ అతని మాట నమ్మకండి అని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేవాడన్నారు. వాటన్నింటినీ కాదని సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట అమలు పరిచి మాట నిలబెట్టుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, వంగాల శివరామిరెడ్డి, కాతా మోహన్‌రెడ్డి, కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డి, పలచాని మహేశ్వరరెడ్డి, లక్ష్మినారాయణ, ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నేరవేర్చారు



**ప్యాపిలి జూలై1ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఫించన్‌దారుకు పెంచిన పింఛన్‌ను ఇచ్చి నిజాయితీని నిరూపించుకున్నారని డోన్‌ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూరుగుల, కౌలుపల్లె, సీతమ్మతాండ, రాచర్ల, నేరెడుచర్ల గ్రామాలలో సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యానిఫేస్టోలో భాగంగా ఇచ్చిన వాగ్ధానం మేరకు పెంచిన పెంచన్లను రాష్ట్ర వ్యాప్తంగా పంపిణి చేశారని తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల మంది ఫించన్‌దారులకు నాలుగు వేల కోట్ల రరూపాయలను పంపిణి చేశారని వివరించారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫించన్‌దారుని ఇంటికి వెళ్ళి ఫించన్ అందించి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స పథకాలతోనే ప్రజల సంక్షేమం సాధ్యమని స్పష్టం చేశారు. పించన్‌ను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంచి మూడు నెలలకు సంబంధించి బకాయిలతో కలిపి ఏడు వేల రూపాయలను పింఛన్‌దారులకు పంపిణి చేశామన్నారు. టిడిపినాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. దేశంలోనే రికార్డు స్థాయిలో ఫించన్లను పంపిణి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రాభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యం

**- మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి**

**పగిడ్యాల, జూలై 1, ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందనీ మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు గ్రామాలలో సోమవారం ఎన్‌టిఆర్ బరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి మాట్లాడుతూ మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి దోచుకుని దాచుకోవడం తప్పా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను కూడా అచరణలో పెట్టారన్నారు. మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి, రిషికొండలలో రూ.500కోట్లతో ప్యాలేస్‌ను ప్రభుత్వ ధనంతో నిర్మించుకుని వైజాగ్‌లోప్రమాణస్వీకారం చేస్తాననీ ఆయన కన్న కలలు కల్లలైపో యాయన్నారు. మూడు రాజదానుల పేరుతో ప్రజలను మోసం చేశారనీ, ప్రజా వ్యతిరేక విధానల వల్ల వైఎస్ఆర్‌పార్టీకి ప్రతిపక్షహోదా కూడా లేకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఏమి చేయాలో దిక్కుతోచక బెంగుళూరులోనిప్యాలేస్‌లో నిదురరాని నిశిరాత్రులతోగడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల సిబ్బంది, రెవెన్యూ, ఆయా శాఖల సిబ్బంది, టిడిపి నాయకులు కాటం వెంకట్రామిరెడ్డి, డాక్టర్ కమీంబాష, నాగన్న, గ్రామపెద్దలు ఆయా గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులుపాల్గొన్నారు.



# పెన్షన్ల పంపిణీ... ఆనందంలో వృద్ధులు..

**జూపాడుబంగ్లా, జూలై 1 ప్రభాతవార్త**
జూపాడుబంగ్లా మండలంలో ఫెన్షన్ల పంపిణీ జోరుగా సాగుతుంది. వ ృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు ఇలా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పెన్షన్ అందించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు సోమవారం ఉదయం 5.30 గంటల నుంచి పెన్షన్ల పంఫిణీ చేపట్టారు. ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగానే తమ ప్రభుత్వం ఏర్పడగానే మూడు వేలను నాలుగు వేల రూపాయలకు పెంచుతామన్నట్లుగానే అర్హులైన వ ృద్ధులకు 4000 రూపాలయలతో పాటు గత మూడునెలల్లో వేయి రూపాలయల చొప్పున నిలిచిన 3000 వేలరూపాలతో కలుకుని మొత్తం రూ.7000లు పెన్షన్‌ను అదించారు. ఈ సందర్భంగా వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎవ్వరు దిక్కులేని తమని నేనున్నాంటూ ఆర్థిక భరోసానిచ్చిన చంద్రబాబు నాయుడుని ఇంటికి పెద్ద కొడుకుగా, పెంచిన నాలుగు వేల



రూపాయలు పెన్షన్‌తోపాటు గత మూడు నెలలకు సంబందించిన మూడు వేలరూపాయలతో కలిపి ఏడు వేల రూపాయలు అందజేయడంతో వ ృద్ధులు ఆనందంతో చిందులు వేస్తున్నారు. ఈ డబ్బుతో తమ నెలవారి మందుల ఖర్చులు పోను మిగిలిన డబ్బుతో సంతోషంగా కాలం వెల్లదీస్తామని తెలిపారు. మండంలోని ఆయా గ్రామాల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్బంగా వారు ముఖ్యమంత్రికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు గిరీశ్వరరెడ్డి, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండడి వెంకట రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, బాబు,రవియాదవ్, జంగాలపెద్దన్న, క ృష్ణారెడ్డి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్..టెన్షన్..టెన్షన్..!

**(మొదటి పేజీ తరువాయి )** : ఘర్షణ చోటు చేసుకుంది..విషయం తెలుసుకున్నపోలీసులు వెంటనే సంఘటన స్థలం చేరుకుని ఇరు వర్గాలను చెల్లాచెదురు చేసి వర్గీయుల నాయకులను శాంతింప చేసి పింఛన్‌పంపిణీ సజావుగా కొనసాగేలా చేసారు..కాగా సజావుగా కొనసాగుతున్న పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని కిందకు వేసిన రాఘవేంద్రరెడ్డి వర్గీయులపై టీడీపీ జిల్లా ఇంచార్జీ తిక్కారెడ్డి ద్వారా సీఎం చంద్రబాబుకుఫిర్యాదు చేస్తామని తిక్కారెడ్డి వర్గీయులు తెలిపారు..మరీ ఇంత తతాంగం జరుగుతున్నప్పటికీ రాష్ట్ర అధిష్టానం మాత్రం ఇంత వరకునియోజకవర్గ ఇంచార్జీ బాధ్యతలను ఇవ్వకపోవడంతోనే ఇలా రెండు వర్గాలుగా విడిపోయినట్లు తెలుస్తోంది.. ఏది ఏమైన ఎవరికిఇంచార్జీ బాధ్యతలను ఇచ్చినా అందరిని కలుపుకుని వెళ్లాల్సిన అవసరం తెలుగు తమ్ముళ్లపై ఉంది..

## పండుగ వాతావరణంలా పించన్ల పంపిణి

**వెలుగోడు,జూలై 1,ప్రభాతవార్త:** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన పెన్స్‌న్ల పంపిణి ఓ పండుగ వాతావరణంలా జరిగింది. సోమవారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ల ఆధ్వర్యంలోల ఎన్టీఆర్ భరోసా పించన్లను తెల్లవారక ముందే లబ్దిదారులకు పంపిణి చేశారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో బుడ్డా శైలజ పించన్లను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేల నుండి 4వేలకు పెంచాడని గత ప్రభుత్వం అయిదు ఏళ్ళలో వెయ్యి మాత్రమే పెంచిందన్నారు. గ్రామాలలో పలుచోట్ల స్తానిక నాయకులు పాల్గొని పించన్ల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నారపు శశిరెడ్డి, ఖలీల్‌ఖాన్, కలాం, అమీర్‌హంజ్, హిదయాత్ అలిఖాన్, ఎల్ల కృష్ణుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా పెన్షన్ల పంపిణీ..

**ఆదోని అర్బన్,జూలై 1,ప్రభాతవార్త :** తెదేపా అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఏప్రిల్ నెల నుంచి పెన్షన్లు పెంచుతామని చెప్పడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం సోమవారం లబ్దిదారులకు రూ.7వేల పెన్షన్‌ను పంపిణీ చేయడం జరిగిందని 5వ వార్డు ఇంచార్జ్ అమర్ ప్రకాష్ అన్నారు. సోమవారం పట్టణంలోని 5వ వార్డులో పెన్షన్ల పంపిణీని ఘనంగా చేపట్టారు. మొత్తం 475పెన్షన్ ఉండగా అందరికి పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతకుముందు విజయనగర్ కాలనీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్,నాగరాజు,ఖాసీం,రసూల్,తిరుమల,వీరేష్,కృష్ణ,రవి,అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొత్తపల్లి,జూలై1ప్రభాతవార్త :** డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సీహెచ్ఓ బాలక్రిష్ణ విద్యార్థులకు సూచించారు.ఆయన సోమవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు వైద్యసిబ్బందితో కలిసి విద్యార్థులకు డయేరియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంకావాడంతో వాతవరణంలో మార్పులు కారణంగా తాగు నీరు మార్పు చేందుతుందన్నారు.దాని వలన డయేరియా సోకే అవకాశం ఉందన్నారు.కావున నీటినీ వేడిచేసి వడకట్టి తాగాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాంతులు,విరేచనాలు ఉంటే దగ్గరలో ఉండే వైద్యసిబ్బందిని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిడు ఉసేనయ్య,వైద్యసిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల వివాదంతో నిలిచిపోయిన మధ్యాహ్న భోజనం

**– 100 మంది విధ్యార్థులకు అందని భోజనం – ఆకలితో ఇళ్ళకు వెళ్ళిపోయిన విధ్యార్థులు**

**బూదూరు(మంత్రాలయం),జూలై 1,ప్రభాతవార్త:** ఆవు,ఆవు పోట్లాడి దూడకాళ్ళు విరిగినట్లు ఇరువర్గాల వంట ఏజెన్సీల వివాదంలో పాఠశాల విద్యార్థులకుమధ్యాహ్న భోజనం అందకపోవడంతో విధ్యార్థులు ఆకలితో తమతమ ఇళ్ళకు వెళ్ళిన సంఘటన మండల పరిధిలోని బూదూరు గ్రామంలో సోమవారం జరిగింది.వివరాల మేరకు గతకొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని ఎస్‌సి కాలనీ పాఠశాలలో వైసిపి వర్గానికి చెందిన మహిళలు మధ్యాహ్న భోజనం వండుతున్నారు.అయితే ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టిడిపి వర్గాని కి చెందిన కొంతమంది మహిళలు పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండడానికి పాఠశాలకు వెళ్ళారు,అయితే వైసిపి వర్గానికి చెందిన మహిళలు ఒప్పుకోకపోవడంతో కొంతసేపు ఇరువర్గాల మహిళలు గొడవకు దిగారు.సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ పాఠశాల వద్దకు చేరుకొని గొడవ పెద్దది కాకుండా చేశారు.చివరికి ఇరువర్గాల మహిళలు మధ్యాహ్న భోజనం వండకపోవడంతో సుమారు 100 మంది విధ్యార్థులు ఆకలితోనే తమతమ ఇళ్ళకు వెళ్ళిపోయారు.ఇంత జరుగుతున్నా పాఠశాల హెచ్ఎం నాగభూషణం మాత్రం ఎవరితో కూడా విధ్యార్థులకు మధ్యాహ్న భోజనం వండించడంలో విఫలమయ్యారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీ సమస్యను పరిష్కరించాలని విధ్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆరుమందిపై కేసు నమోదు

**మంత్రాలయం,జూలై 1,ప్రభాతవార్త:** మంత్రాలయం పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు విజయమిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుమందిపై కేసు నమోదు చేసినట్లు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ సోమవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషయంలో మాట్లాడడానికి వెళ్ళుచుండగా అక్కడేఉన్న రామకృష్ణారెడ్డి,విజయ్,ఉప్పర రాముడు,వరదరాజులు,నక్కి వెంకటేష్,మఠం తిమ్మారెడ్డి అనే ఆరుమంది విజయరామిరెడ్డిపై పిడిగుద్దులతో దాడిచేసినట్లు తెలిపారు.ఆరుమందిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## 24గంటలు మీ సేవకుడిగా ఉంటా

**ఆదోని,జూలై 1,ప్రభాతవార్త :** 24గంటలు మీ సేవకుడిగా ఉంటానని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. సోమవారం ఆర్‌సిఎం చర్చిలో క్రైస్తవ ఐక్య సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ఒక పార్టీ నాయకుడిగా కాకుండ మీలోఒక కుటుంబ సభ్యులుగా మిమ్మల్ని కలవడానికి ఒక ఎమ్మెల్యేగా అధికారికంగా రావడం జరిగిందన్నారు. ప్రతి క్రైస్తవున్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సంఘం అధ్యక్షులు ఆనంద్‌రాజ్,శ్రీధర్ తదితరులున్నారు.

## పేదలకు పెట్టడంలో తనది ఎముకలేని చేయి అని నిరూపించుకున్న చంద్రబాబు

**ఆదోని రూరల్,జూలై 1,ప్రభాతవార్త :** పేదలకు పెట్టడంలో తనది ఎముకలేని చేయి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరూపించుకున్నారని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ప్రసంశించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్దులు,వికలాంగులు,వితంతువులకు ఇచ్చే సంక్షేమ పెన్షన్‌ను ఏకంగా రూ.1000లు పెంచి రూ.4వేలు చేసి ప్రజా సంక్షేమంలో తనను మించిన వారు లేరని నిరూపించుకున్నారన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ అందుకుంటున్న వృద్దులు,వికలాంగులు,వితంతువులు ప్రతిఒక్కరు చంద్రబాబులో తమ పెద్దకొడుకును చూసుకుంటూ ఆయన పెద్దమనసును ప్రశంశిస్తూ ఆశీర్వదిస్తున్నారన్నారు. బడుగు,బలహీన వర్గాలను ఆదుకోవడంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెదేపా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుండడం శుభపరిణామమన్నారు. 40ఏళ్లు పూర్తయినా తెదేపా నిత్య యవ్వనంగా ప్రజల కోసం ముందుకు సాగుతుండడం ఆ పార్టీ యొక్క సంక్షేమం,అభివృద్ది మిత్రమేనన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని ఆశిస్తున్నానన్నారు.

## మండలంలో 92.69 శాతం పింఛన్ పంపిణీ

**కొత్తపల్లి,జూలై1ప్రభాతవార్త :** మండలంలో జూలై నెలకు సంబందించిన పింఛన్ పంపిణీ 92.69 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు.మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో సోమవారం ఎన్‌టీఆర్ పింఛన్ భరోసా పంపీణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 4273 మంది వివిధ పింఛన్ లబ్ధిదారులు ఉండగా సోమవారం మొదటిరోజే సచివాలయ సిబ్బంది 3961 మంది పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపీణీ చేశారన్నారు.ఇంకా 312 పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపీణీ చేయాల్సి ఉందన్నారు.

## రేగడగూడూరులో స్టాప్ డయేరియా కేర్ కాంపైన్

**వెలుగోడు,జూలై 1,ప్రభాతవార్త:** వేల్పనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రేగడగూడూరు గ్రామంఒని జడ్పీహెచ్ హైస్కూల్ నందు స్టాప్ డయేరియా కేర్ కాంపైన్ ప్రోగ్రాం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారి జహీర్‌వలి మాట్లాడుతు అతిసారా అనేది సంవత్సరం లోపు పిల్లఉ మొదలు కొని పెద్దవారికి కూడా వచ్చే ఇన్‌ఫెక్సన్ వలన వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం మొదలగు లక్షణాలు ప్రతి ఒక్కరికి వచ్చే అవకాశం ఉందన్నారు. కావున మనం తినే ఆహారం కానీ నీరు కానీ శుభ్రత పాటించడం ద్వావరా ప్రతి ఒక్కరు డయేరియా నుండి కాపాడుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, యం.పి.హెచ్.ఇ.ఓ.శ్రీనువాసులు,ఎ.ఎన్.ఎం.లు,ఆశావర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అవ్వతాతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

**పెద్దకడుబూరు,జూలై 1,ప్రభాతవార్త :** టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సోమవారం కోలాహలంగా జరిగింది. పించన్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి హాజరయ్యారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత మొదటిసారిగా పెద్దకడుబూరుకు వచ్చిన రాఘువేంద్ర రెడ్డికి స్థానిక ఎస్‌సి కాలనీలో టిడిపి నాయకులు బొగ్గుల ఏసేపు,విజయ్‌కుమార్‌లు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. లక్ష్మీపేట,కురువవీధి,ఎస్‌సి కాలనీలో రాఘువేంద్రరెడ్డితో కలిసి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నలు ఇంటింటికి వెళ్లి స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పార్టీ అధికారంలోకి వచ్చిన నెలరోజులకే నిఇ్నకల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీలపై సంతకాలు చేశారన్నారు. హనుమాపురంలో టిడిపి మహిళా జిల్లా కార్యదర్శి నరవ శశిరేఖ, పెద్దకడుబూరులో ఎంపిపి శ్రీవిద్య,సర్పంచ్ రామాంజనేయులు,దొడ్డిమేకలలో సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి,జాలవాడిలో టిడిపి నాయకులు ముక్కన్న,చిన్నకడుబూరులో టిడిపి నాయకులు ఎంజి నరసన్న,హెచ్ మురవణిలో సత్యగౌడ్,బసలదొడ్డిలో రాజశేఖర్,చిన్నతుంబళం వీరేష్‌గౌడ్,కందబహాల్ యువ నాయకులు మురళీకృష్ణ తదితర టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్లను పంపిణీ చేశారు. టిడిపి నాయకులు మీసేవ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ నరసన్న,తలారి అంజి,భాష,జనసేన మండల అధ్యక్షుడు గణేష్,ఆయా గ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డాక్టర్ల దినోత్సవం

**ఆదోని,జూలై 1,ప్రభాతవార్త :** జాతీయ డాక్టర్ల దినోత్సవం సోమవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆద్వర్యంలో ప్రిన్సిపల్ మురళీ మోహన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా ఆసుపత్రి సర్జన్ డాక్టర్ మయూర్ కుమార్ జిందె హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తను స్థానిక ఆర్‌కెడి స్కూల్ నందు విద్యను అభ్యసించి కృషి,పట్టుదలతో ఉన్నత చదువులు చదువుకుని ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు. తను ఈ స్థాయికి రావడానికి శ్రమ,ఓర్పు,పట్టుదల,ఏకాగ్రత,నిబద్ధత కారణమని అందరు బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలని తెలిపారు. అనంతరం జంతుశాస్త్ర విభాగాధిపతి యుగంధర్ రెడ్డి,నళిని, రంగనాథం,నేత్రావతిలు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## రూ.5వేలు ఇస్తేనే పెన్షన్ ఇస్తామన్న వైసిపి నాయకులు

**– ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు**

**మద్దికెర,జూలై 1,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఎన్‌టిఆర్ పింఛన్ భరోసా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి నాయకులు మండలంలో రూ.5వేలు తీసుకుని పింఛన్లు మంజూరు చేస్తామని దళారి వ్యాపారం కొనసాగించారన్నారు. తెదేపాలో అలాంటి వ్యవస్థ ఉండదు..రాబోదు..అని స్పష్టం చేశారు. పింఛన్లకు అర్హులైన వారు ఎంపిడిఓని,తహశీల్దార్‌ను కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూదూరు ధనుంజయుడు,మాజీ ఎంపిపి పద్మావతి,మాజీ జడ్‌పిటిసి రాజన్న యాదవ్,న్యాసరి లక్ష్మీనారాయణ,చంద్రశేఖర్‌గౌడ్,టైలర్ హరి,పారా రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన

**వెల్దుర్తి,జూలై1,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తి పాతబస్టాండ్‌లో కొత్త చట్టాలపై ప్రజలకు వెల్దుర్తి ఎస్సై సునీల్‌కుమార్ సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ ఇండియన్ పీనల్ కోడ్,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత,భారతీయ న్యాయ సురక్ష సంహితలు ఈ రోజు నుంచి అమలులోకి వస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాపారులు, కార్మికులు, ప్రజలు,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో దీర్ఘకాలిక ఉధ్యోగులను బదిలీలు చేయాలి

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై01,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో ఎండ్ల తరబడి దీర్ఘకాలికంగా ఉధ్యోగులుగా విధులను నిర్వర్తిస్తూ,డూపూ ్యటేషన్ల్ సాకుతో విధులు నిర్వర్తిస్తున్న శాశ్వత ఉధ్యోగులపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి చర్యలు గైకొని బదిలీలను చేపట్టాలని కోరతూ ఏపి దేవదాయ ధర్మదాయ శాఖ రాష్ట్ర మంత్రివర్యులకు,ప్రిన్సిపల్ సెక్రటరికి,కమీషనర్‌కు,రిజినల్ జాయింట్ సెక్రటరి,శ్రీశైలదేవస్థానం ఈఓ కు పిర్యాదు చేయడం జరిగిందని హిందూ దేవాలయాల ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర ఆధ్యక్షులు దర్సనపు శ్రీనివాస్ సోమవారం నాడు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.శ్రీశైలదేవస్థానంలో ఏఈఓలు,పర్యవేక్షకులు,తదితర స్థాయిలో విధులు నిర్వర్తించే వారు దీర్ఘకాలికంగా విధులు నిర్వర్తించడం జరుగుతుందని,బదిలీలు జరిగిన మరల డిప్యూటిషేన్ల్ పేరుతో శ్రీశైలదేవస్థానంకు వచ్చి విధులు నిర్వర్తించడం జరుగుతుందని పేర్కన్నారు. తక్షణమే ప్రభుత్వం పరిశీలించి బదిలీలను చేపట్టి,అవినీతి ప్రక్షాళన జరగాలని వారు కోరారు.

## తెల్లవారక ముందే పెన్స్‌న్లు పంపిణి

**నందికొట్కూరు,జూలై 1,ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెల్లవారక ముందే పెంచిన పెన్స్‌న్లను లబ్దిదారుల ఇళ్ళ వద్దకే వెళ్ళి ఇవ్వాలని ఆదేశించడంతో అధికారులు, నాయకులు అందజేశారు, సోమవారం మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు రూ.7వేలు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మణిశర్మ, రాముడు, తెలుగుదేశం నాయకులు బి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పించన్ల సందడి

**తుగ్గలి,జూలై 1,ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాల్లో పించన్ల సందడి నెలకొంది. మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక టిడిపి నాయకుడు టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి,సర్పంచ్ రవితో కలిసి పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు పించన్లను పంపిణీ చేశారు. రాతనలో మనోహర్ చౌదరి,తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ,కృష్ణమూర్తి చౌదరి,ఎద్దులదొడ్డిలో శ్రీనివాసులుగౌడ్,సర్పంచ్ విజయ్,పెండేకల్లులో మాజీ సర్పంచ్ బర్మా వీరేష్,ఫోటో రామాంజనేయులు,రాంపల్లిలో మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు,హేమాద్రినాయుడు,హనుమంతుగౌడ్,సోమశేఖర్‌గౌడ్,రామలింగయ్య పల్లెలో జడ్‌పిటిసి మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్,సర్పంచ్ గౌరవ సలహాదారుడు వెంకటపతి,బత్తిన దేవేంద్ర,చెన్నంపల్లిలో మాభాష,రాజేంద్రగౌడ్,కోటేశ్వరగౌడ్,రామయ్య,పగడిరాయిలో ఈశ్వర్‌రెడ్డి,డీలర్ సుంకన్న,ఉప్పర్లపల్లిలో అప్ప వేణు,నీలా ప్రసాద్,మనోహర్,సూర్యతాండలో ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు రామునాయక్,తిరుపాల్ నాయక్,స్వామి నాయక్,లక్ష్మణ నాయక్,రాంపురంలో మాజీ సర్పంచ్ చంద్రన్న,మల్లయ్య,రాంపురం కొట్టాల గ్రామంలో టిడిపి ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు,దిగువ చింతల కొండలో టిడిపి యువ నాయకులు దిగురి రజకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం లబ్దిదారులకు పెన్షన్లు అందచేశారు. దీంతో మండలంలో పెన్షన్ల సందడి నెలకొంది. ఈ సందర్బంగా పలువురు టిడిపి నాయకులు వేరువేరుగా మాట్లాడుతూ పెంచిన పెన్షన్లను ఒకేసారి లబ్దిదారులకు సిఎం చంద్రబాబు ఇవ్వడం దేశచరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు,పింఛన్‌దారులు పాల్గొన్నారు.

## వెన్నా శ్రీధర్‌రెడ్డి ఆద్వర్యంలో పెన్షన్ల పంపిణి

**ఆత్మకూరు జూలై01,ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని 2వవార్డులో రాష్ట్ర తెలుగు యువత కార్యవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరి వెన్నా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర ్యంలో నూతన పెన్షన్ల పంపిణి చేశారు. ముందుగా మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, ఇంచార్జీ మేనేజర్ వెంకటేశ్వరగౌడ్‌తో కలసి వృద్దులకు, వికలాంగులకు పెన్షన్ కార్యక్రమంను పంపిణి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెన్నా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ది ముందుకు వెళ్తొందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆరు ప్రధానమైన సంక్షేమ పథకాలలో ఒకటి నేరవేర్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట నేరవేర్చే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలచిందని గుర్తు చేశారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో అర్హులైన లబ్దిదారులందరికి సంక్షేమ పథకాలు అందించి సూపరిపాలనలను కొనసాగించే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని గుర్తు చేశారు. వృద్దులకు, వితంతువులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పంపిణి కార్యక్రమం పండుగలాగ కొనసాగిందని చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను అందించి టిడిపి ప్రభుత్వం ప్రజాసేవకే అంకితమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, వెన్నా లోకేశ్వరరెడ్డి, గిడ్డయ్య, బాస్కర్‌రెడ్డి, ఆర్.సతీష్‌బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నందనపల్లి సుగాలి తాండాలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**కర్నూలు రూరల్,జూలై 1,ప్రభాతవార్త :**



మండలంలోని నందనపల్లి సుగాలి తాండలో సోమవారం ఉదయం 6గంటల నుండి సచివాలయ సిబ్బంది,విష్ణుసేన లంబాడి నాయకులు ఆర్ యోగేష్ నాయక్,దళిత నాయకుడు అభిలాష్‌లు పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములై గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సుగాలి తాండ నాయకులు యోగేష్ నాయక్,అభిలాష్‌లు మాట్లాడుతూ నందనపల్లి సుగాలి తాండకు 40సం॥లుగా కోడుమూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ఎదురు విష్ణువర్ధన్‌రెడ్డి తన సహాయ,సహకారాలు అందచేస్తున్నారని నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సహకారంతో తాండాను మరింత అభివృద్ది పరచుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో సుగాలి తాండకు ఎటువంటి అభివృద్ది వనరులు కేటాయించలేదని అలాగే వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికే గాని అప్పటి రాజకీయ నేతలు ఆసక్తి చూపలేదన్నారు. అనగదొక్కడానికే ప్రయత్నం చేశారని వారు గుర్తు చేసుకున్నారు. ఎన్నికల కంటే ముందుగానే నియోజకవర్గ ఇంచార్జ్ ఎదురు విష్ణువర్ధన్‌రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరిలు తాండకు వచ్చి ఇక్కడున్న సమస్యలను వారు విని సమస్యల పరిష్కారానికి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,అభిమానులు,గిరిజన నాయకులు,విష్ణు సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ఆదోనిలీగల్, జూలై01, ప్రభాతవార్త;** ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఆదోని పంచాయతీరాజ్ శాఖ ఈఈ ఎస్.మద్దన్న తెలిపారు. సోమవారం స్థానిక ద్వారకా ఫంక్షన్‌హాల్‌లో కర్నూలు పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఈఈ వెంకటప్రసాద్, ఏఈ యుగంధర్‌రెడ్డి పదవీ విరమణ గావించారు. ఈ సందర్భంగా ద్వారకా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీ విరమణ చేసిన ఎస్ఈ, ఈఈ, ఏఈలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈఈ మద్దన్న మాట్లాడుతూ 60 యేళ్ల పదవీ కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందడమే మా లక్ష్యమన్నారు. ప్రజా ఆశీస్సులు పొందిన అధికారి సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎస్ఈ వీరస్వామి, కర్నూలు పీఆర్ ఈఈ రామకృష్ణారెడ్డి, డ్వామా ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు అశ్వర్థామ, రంగస్వామి, శ్రీరాములు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మహాదేవప్ప, డివిజన్‌లోని పంచాయతీరాజ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మండలంలో పెన్షన్ న్లు పంపిణీ

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై01,ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలంలో సోమవారంనాడు వృద్దులకు, వితంతువులకు,వికాలాంగులకు పేన్స్‌న్లు పంపిణి చేయడం జరిగింది.శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం,సుండిపెంటలో ఉదయం 6 గంటలకే సచివాలయాల ఉధ్యోగులు,తేదేపా నాయకులు కలసి పేన్స్‌న్లు ఇంటిటింకి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియేజవర్గం తేదేపా ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి పాల్గోన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తేదేపా ప్రభుత్వం పెదలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్స్‌న్లు పెంచి పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.పేన్స్‌న్లు తీసుకునే లబ్దిదారుల ప్రతి ఒక్కరి కళ్లల్లో ఆనందం కనిపిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక తేదేపా నాయకులు వి.పి.ఏ బెంజమేన్,అడుసుమల్లి సుబ్బారావు,జంకె రామసుబ్బారెడ్డి,ఉమా మహేశ్వరరావు,నాగేళ్ల సురేష్,సింగతల లక్ష్మి నరసింహారెడ్డి,తదితరులు పాల్గోనారు.

## బాలికల విద్యను ప్రోత్సహించండి

**దేవనకొండ,జూలై 1,ప్రభాతవార్త**

బాలికల విద్యను ప్రోత్సహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్ కుమార్ అన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మండల తహశీల్దార్ ఈశ్వరయ్యశెట్టికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకుల,కెజీబివి,ఆదర్శ పాఠశాలల్లో సీట్లు పెంచాలన్నారు. మండల కేంద్రంలో బిసి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే సందర్బంలో వారి పిల్లలను ఇంటి దగ్గరే వదిలి వెళ్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్న ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివించే స్థోమత లేక తల్లిదండ్రులతో పాటు పిల్లలను ఉపాధికి తీసుకెళ్తే పిల్లలు కూడా బాల కార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని,కెజీబివి పాఠశాల గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు శశి,మహేష్,రాము,విద్యార్థులు పాల్గొన్నారు.

## గడివేముల సింగిల్‌విండో ప్రత్యేకాధికారిగా సుబ్బలక్ష్మి

**గడివేముల, జూలై01, ప్రభాతవార్త;** గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రత్యేకాధికారిగా సబ్‌డివిజన్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ నంద్యాలకు చెందిన బి.సుబ్బలక్ష్మిని జిల్లా అధికారులు నియమించారు. సోమవారం నాడు గడివేముల సొసైటీలో ఆమె బాధ్యతలు చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**– గడ్డివాములు దగ్ధం చేసిన ఘటనలో వ్యక్తి పై కేసు నమోదు**

**బనగానపల్లె, జూలై 1, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వ్యక్తి విద్యుత్‌షాక్‌తో మృతి చెందినట్లు నందివర్గం ఎస్ఐ పి.తిరుపాలు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వడ్డె డి.రమేష్(29) రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వ్యక్తి గనిలో ఆదివారం బండలు కోస్తుంటే వైర్లు అడ్డురాగా పక్కకు తీసే క్రమంలో రమేష్‌కు ప్రమాదవశాత్తూ వైర్ తగలడం వల్ల కరెంట్ షాక్‌తో మృతి చెందడం జరిగిందని నందివర్గం ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడికి 5 సంవత్సరాలు వయసు న్న అమూల్య, 4 సంవత్సరాల వయ్సున్న ఆదిత్య అనే ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. మృతుడి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిఆరు. అదే విధంగా నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందవరం గ్రామంలో జూన్ 29వ తేది బాలనాగిరెడ్డి అనే వ్యక్తి సంజీవరాయుడుకు చెందిన 45 ట్రాక్టర్ల చొప్పను పెట్రోల్‌పోసి తగలబెట్టినాడని బాధితుడు సంజీవరాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాల్ తెలిపారు. ఈ ప్రమాదంలో రూ.3లక్షల విలువ చేసే గడ్డివాము దగ్ధమైందని బాధితుడు సంజీవరాయుడు తెలిపారన్నారు.

## ఫింఛన్‌లను పంపిణీ చేసిన అధికారులు

**గోనెగండ్ల జూలై 1 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో సోమవారం సచివాలయం సిబ్బంది ప్రభుత్వ ం పెంచిన పింఛన్‌లను అబ్దిదారులకు పంపిణీ చేశారు.వృద్దులు,వితంతువులపెంచిన రూ.4వేలతో పాటు మరో రూ.3వేలు అధనంగా ఇచ్చారు. అలాగే వికలాంగులకు రూ.6వేలు అందజేశారు.ఐరన్‌బండ,హెచ్ కైరవాడి గ్రామలల్లో పింఛన్ సొమ్మును పెంచినందుకు గాను లబ్దిదారులు, టీడీపీ నాయకులు కలిసి సీఎం చంద్రబాబునాయుడి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.గ్రామాలలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల,కాలనీల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.పెంచిన సొమ్ముతో అవ్వతాతలు సంతోషాని ్న వ్యక్తం చేస్తున్నారు.

## మాట నిలబెట్టుకున్న కూటమి

**నంద్యాల, జూలై 1,ప్రభాతవార్తప్రతినిధి**

ఎని ్నకల సమయంలో పించనులుఎ రూ 4000 ఇస్తునే గత మూడు నెలలకుసంబదించిన రూ 3000కలి రూ 7000పంపినీ చేసి కూటమి మాట నిలబెట్టుకుందని బిజినవేముల తెలుగు దేశం నాయకులు వుశేనయ్య, సుబ్బరాయుడు, పెద్దవుశేనయ్య, రాదాకృష్ణ, ఫరీఫ్, మనోహరు,అలాగే కలుగొట్ల గ్రామంలో తెలుగు దేశం పార్టి మండల ఉపాద్యాక్షులు గద్దంనాగరాజ్జునరెడ్డిచిన్నకొపెర్ల గ్రామంలో వెంకటసుబ్బారెడ్డి, బుచ్చన్న, పెద్దకొపెర్లలో సర్పంచు వెంకటేవ్వరరెడ్డి, వల్లంపాడులో సర్పంచు జగదీశ్వరరెడ్డిలు లబ్దిదారులు రూ 7000 పించనులను సచివాలయ సిబ్బందితో కలిసి పంపినీ చేశారు. ఈసందర్బము వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రాష్టంలో కూటమి అదికారములోకి వస్తే పాత మూడ నెలల కు సంబందించిన రూ 3000, ఈ నెల రూ 4000కలిపి మొత్తం రూ 7000ప ంపినీ చేస్తామని చెప్పిటనట్లుగనే సోమవారము ఉదయం 6గంటలకే ఇల్ల వద్దకు వెల్లి సిబ్బందితో కలిసి అయా గ్రామాల నాయకులు పించనులు అందించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన పెన్షన్ల పంపిణీ

**– పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వీరభద్రగౌడ్**

**హొళగుంద,జూలై 1,ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. సోమవారం తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి,సీనియర్ నాయకులు గోవిందుగౌడ్,దిద్ది వెంకటేష్,ఎర్రిస్వామి,వీరన్నగౌడ్,ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం,అబ్దుల్ రహిమాన్,మహబూబ్ భాషా,రారావి సిద్దు,జాకీర్,భాస్కర్,తెదేపా యువ నాయకులు మోయిన్ తదితరులు హొళగుందలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం 90శాతం పూర్తయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో మొదటి నెల నుండే ఎన్నికల హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదేనన్నారు. హొళగుందలో స్వయంగా వీరభద్రగౌడ్ చేతుల మీదుగా లబ్దిదారులకు పింఛన్‌అందచేశారు. మండలంలోని మొత్తం 6097 పెన్షన్లు ఉండగా దాదాపు 5250కుపైగా పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. దివ్యాంగులకు రూ.3వేల నుండి రూ.6వేలు చేసిందన్నారు. పించన్ల కోసం రూ.4408కోట్లు ఒక్కరోజే పంపిణీ చేస్తున్న ప్రభుత్వం తెదేపా ప్రభుత్వమన్నారు. ఈ పించన్ల కార్యక్రమం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏరోజు అయినా ద్వితీయశ్రేణి నాయకత్వాన్ని కానీ,కార్యకర్తలను కానీ ఇలా సంక్షేమ పథకాల పంపిణీలో భాగస్వాములు చేశారా జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వలిభాష,సుభాన్ తదితరులు పాల్గొన్నారు

# సూపరు సిక్సు పథకాల్లో బాగమే రూ 7000పించనులు



**కోవెలకుంట్ల, జూలై 1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగు దేశం అదికారములోకి వస్తే సూపరు సిక్సు పథకాలు అమలు చేస్తామనిచెప్పిన మాట ప్రకారము 3000లను రూ 4000చేస్తు పాత మూడు నెలల పించను రూఐ 3000కలిపి మొత్త రూ 7000అందించిన ఘనత తెలుగు దేశం పార్టిదని పట్టణ మైనార్టి నాయకుడు యస్ఎ గఫూరు, రాష్ట్రతెలుగుదేశం కార్యదరి్శ గడ్డంరామకృష్ణారెడ్డి మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డిలు అన్నారు. సోమవారము రాష్ట్ర వ్యాప్తంగా పించనుల పంపినీ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో అయా వీదులు, గ్రామాలు, పట్టణాల్లోని తెలుగు దేశం నాయకులు దగ్గరుండి పంపినీ జరిపించాలని పార్టి అదేశించింది. దీనితో కోవెలకుంట్ల పట్టణంలో ముస్లీమైనార్టి నాయకుడు యస్ఎ గఫూరు, అలాగే గడ్డంసోదరులు రామకృష్ణారెడ్డి నాగేశ్వరరెడ్డిలు పించనులను లబ్దదారులకు పంపినీ చేశారు. ఈస్దర్బముగా వారు మాట్లాడుతు ఎన్నికల సమమంలో మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి పిత పించనులు మూడు నెలలకు సంబందించి రూ 3000 పెంచిన పించనులు రూ 4000కలిపి రూ 7000అందించామని చెప్పారు.

## ముఖ్యమంత్రి బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

**:- తెదేపా మాజీ ఇంచార్జ్,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతి**

**ఆలూరు,జూలై 1,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,వైకుంఠం జ్యోతిలు అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని హులేబీడు గ్రామాల్లో ఇంటింటికి ఎన్టిఆర్ భరోసా పించన్లు రూ.7వేలు లబ్ధిదారులకు వారు అందచేశారు. ఈ సందర్భంగా వైకుంఠం శివప్రసాద్,జ్యోతిలు మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఒక్కటైనా పెన్షన్ పెంపు గురించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం తర్వాత సంతకం చేసి ప్రజల నమ్మకాన్ని సిఎం చంద్రబాబు నిలబెట్టారన్నారు. దేశంలోనే ఇంటింటికి పించన్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెళ్లి ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. పేదవారి కళ్లల్లో ఆనందం,సంతోషం చూడడమే సిఎం చంద్రబాబు అజెండా అన్నారు. గ్రామంలోని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఫించన్లు పంపిణీ

**క్రిష్ణగిరి, జూలై1,ప్రబాతవార్త :** మండల పరిదిలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంను గ్రామాల టి.డి.పి నాయకులు,అధికారుల సమక్షంలో సోమవారం రోజు పంపిణీ చేశారు.ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యా ంకుమార్ చిత్రపటాలకు ఫింఛన్ల లబ్దిదారులు,టి.డి.పి నాయకులు పాలాభిషేకాలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్దులకు,వితుంతువులకు,ఒంటరి మహిళలకు రూ7వేలు, విభిన్న ప్రతిభా వంతులకు రూ15వేలు పంపిణీ చేశారు.అలాగే తలసేమియా,కిడ్నీ సంభందిత వ్యాదిగ్రస్తులకు, మంచానికే పరిమతమైన వారికి ఫింఛన్లు అందజేశారు.ఆలంకొండలో జిల్లా టి.డి.పి కార్యవర్గసభ్యులు నబిసాహెబ్,సర్పంచు షేక్ షహానా,కటారుకొండలో టి.డి.పి మండల అద్యక్షులుమర్రిశ్రీరా ములు, చిట్యాలలో సర్పంచు రాజేశ్వరిగౌడు,మద్దయ్యగౌడు,ప్రకా శ్‌గౌడు,కంభాలపాడులో నందీశ్వరగౌడు, క్రిష్ణగిరిలో దామెదర్‌నాయుడు,మాదపురంలో పార్ల మెంట్ లీగల్‌సెల్ ప్రదాన కార్యదర్శి ప్రసాదు,కర్లకుంటలో రామకృష్ణ,అమకతాడులో సుధాక ర్,పోతుగల్లులో సోమలింగన్నగౌడు,సోత్రం ఎర్రగుడిలో చాకలిసుంకన్న,దావుద్,సజ్జద్‌లు పంపిణీ చేశారు.

## వెల్దుర్తి మండలంలో ఘనంగా ఫించన్ల పండుగ

**వెల్దుర్తి,జులై1,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెంచిన ఫించన్లు పంపిణీ కార్యక్రమం సోమవారం తెదేపా నాయకులు,అధికారుల సమన్వయంతో ఒక పండుగలా నిర్వహించారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి, బొమ్మిరెడ్డిపల్లిలో సుబ్బరాయుడు,లక్ష్మీరెడ్డి,వెల్దుర్తి లోని 3వ సచివాలయం పరిధిలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు రమాకాంత్‌రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలు, సచివాల యం సిబ్బందితో కలిసి లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఫించన్‌ను పంపిణీ చేశారు.అదేవిధంగా వెల్దుర్తి 1వ సచివాలయం పరిధిలో మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,మాజీ జడ్పీటిసి యల్.ఇ.పుష్పావతి, కర్నూలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నీరజ సుధాకర్‌గౌడ్,మాజీ జడ్పీటిసి ఐజయ్య పార్టీ నాయకులు,కార్యకర్తలు,క్లస్టర్ కార్యకర్తలతో కలిసి ఫించన్‌లను ఇంటింటి వద్దకు వెళ్లి లబ్దిదారులకు అందించారు.మండలంలోని ఎస్.బోయినపల్లిలో గ్రామపెద్దలు,పార్టీ నాయకులు యన్.కాంతారెడ్డి, గుంటుపల్లిలో ఈదుల వెంకటరాముడు ఫించన్‌ల పంపిణి కార్యక్రమం చేశారు.అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్,ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఫించన్ల పండుగను ప్రారంభించారన్నారు.ఈ కార్యమ్రంలో ఎంపిడిఓ శివశంకరప్ప,సచివాలయం సిబ్బంది పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తు జూలై 4న దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్

**కర్నూలు విద్య, జూలై 1, ప్రభాతవార్త:** నీట్, యూజీసీ సెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ 2024 జూలై 4న దేశవ్యాప్తంగా కేజి నుండి పీజీ వరుకు విద్యాసంస్థల బంద్ చేయాలని కర్నూలు నగరంలో ఉన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు సోమన్న, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఐస నగర కార్యదర్శి పవన్‌లు మాట్లాడుతూ వన్ నేషన్, వన్ ఎగ్జామ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్పకూలింది. విద్యార్థుల విద్య భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైంది. తీవ్రమైన అవకతవక వ్యత్యాసాలతో జరిగిన నీట్, పీజీ పరీక్షకు భాధ్యత వహించి వాయిదా వేసింది. జూన్ 4న ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలు పారదర్శకంగా లేవని పేపర్ లీక్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తారు. దీంతో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారు. ఇటువంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.

## పార్టీ మారడం లేదు.... అపోహాలను నమ్మవద్దు

**- వైసీపీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి**

**ఆదోనిలీగల్, జూలై01, ప్రభాతవార్త;** తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, తన ప్రాణం ఉన్నంతవరకు వైఎస్సార్సీపీ పార్టీలోనే కొనసాగుతానని వైసీపీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ద్వారకా ఫంక్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 3వ తేదీన ఆదోని మార్కెట్‌యార్డులో కమీషన్ ఏజెంట్ల సమావేశం జరగనున్నదని, ఈ సావేశనికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని ఆహ్వానించేందుకు వెళ్లడం జరిగిందన్నారు. అంత మాత్రాన పార్టీ వీడుతున్నట్లు ప్రచారాలు చేయడం ఎంతవరకు సబబన్నారు. ప్రాణం ఉన్నంతవరకు తాను వైఎస్సార్సీపీ పార్టీలోనే కొనసాగుతానని చెప్పారు. 2003లో తాను కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యఓఉఇగా ఎన్నికయ్యానని, నాటి నుంచి నేటివరకు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సహాయ సహకారాలతో అంచలంచెలుగా ఎదగడం జరిగిందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాని, వైఎస్సార్సీపీ ఆవిర్భావం నుంచి వైసీపీలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డితో కలిసి తన ప్రయాణం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. దాదాపుగా 25 యేళ్లుగా సాయి అన్న వెంటే నడుస్తున్నానని చెప్పారు. కొంతమంది కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ముఖ్యం కాదని, కార్యకర్తలే తనకు ప్రధానమని చెప్పారు. ఎవరూ అధైర్యపడొద్దని, వైసీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా మేముంటామని మనోధైర్యం కల్పించారు. పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు.

## సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి చిత్రపటం

**హొళగుంద,జూలై 1,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో జనసేన పార్టీ తరుపున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని సచివాలయంలో జనసేన,టిడిపి పార్టీ నాయకులు కలిసి ఏర్పాటు చేశారు. పవన్‌కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని పేదప్రజలకు మంచిచేసే వ్యక్తి అన్నారు. పవన్‌కళ్యాణ్,చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నబీరసూల్,గిరిమల్ల,దాసరి రామ,డీలర్ బాబుసాబ్,మల్లి,శేఖర్,బికె పంపా,గిరిరాజు,ముల్లా,వన్నూరు,బోయ తిమ్మప్ప,జనసేన నాయకులు హరూన్‌భాష,ఆబ్రహ్మయ్య, షేక్షావలి,బిజెపి నాయకులు రామలింగ,పఠాన్,షేక్షా,హను మంతు తదితరులున్నారు.

## ఇంటి వద్దకే పెన్షన్ల పంపిణీ : వీరభద్రగౌడ్

**దేవనకొండ,జూలై 1,ప్రభాతవార్త :** పించన్ లబ్దిదారులకు వాలంటీర్లు లేకుండానే ఇంటి వద్దకే పించన్లు అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. మండల కేంద్రమైన దేవనకొండలో పించన్ల పంపిణీ కార్యక్రమానికి వీరభద్రగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. స్థానిక మాలవీధిలో పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం జూలై 1 నుండి రూ.4వేలు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ అందించిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆర్థికంగా లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ టిడిపి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం వికలాంగులకు రూ.6వేలు,వితంతువులకు రూ.4వేలు అందిస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రగౌడ్ తనయుడు టిడిపి యువనేత గిరిమల్లేష్‌గౌడ్,మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,మాజీ ఎంపిపి రామచంద్రనా యుడు,ఆస్పరి మాజీ జడ్‌పిటిసి బొజ్జమ్మ,సర్పంచ్‌లు భాస్కర్,మహేశ్వర్‌రెడ్డి,చిన్న రామప్ప,ఎంపిటిసి తిమ్మప్ప,టిడిపి నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప,రామారావు నాయుడు, మల్లయ్య,ఈదుల దేవరబండ సుభాన్,మలకన్న,ఆకులవీరేష్,శాంతికుమార్,రాజాసాహెబ్,మల్లేపల్లి రంగడు,మల్లికార్జునగౌడ్,వెంకటస్వామిగౌడ్,రాజశేకర్‌గౌడ్,సంపత్,మనిరంగడు,కాసీమ్,శివన్న,లక్ష్మన్న,రా మాంజనేయులు,రాము,చిన్న నాగప్ప తదితరులున్నారు.

## రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

**:- ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్**



**పత్తికొండ,జూలై 1,ప్రభాతవార్త :** పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పండుగ వాతావరణంలా జరుగుతుందని ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని కొండగేరిలో ఏర్పాటు చేసిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై అవ్వతాతల చేత సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పత్తికొండలో ప్రతి వార్డు,బూత్ ఇంచార్జ్‌ల ఆద్వర్యంలో అవ్వతాతలు, వితంతు,వికలాంగులకు దీర్ఘకాళిక వ్యాధిగ్రస్తులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని వార్డులో బూత్ ఇంచార్జ కొండగిరి బ్రహ్మయ్య,రామకృష్ణారెడ్డి,గాంధీనగర్ కందనాతి భాస్కర్,20వ వార్డు నక్క రవికుమార్,కుమ్మరివీధి ఉరుకుంద,ఎరుకుల రామాంజనేయులు,కళ్లు పెంట వీధి ఉరప్ప,సింగం శశను,అడ్వకేట్ సురేష్,బండి గిరి,హోటల్ రమేష్,ప్రకాష్ భాష,ఎరుకల లింగన్న, స్టేట్‌బ్యాంక్ ఏరియా హరినాథ్,మీరా హుస్సేన్,సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. సిఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని అన్నారు. తెదేపా,జనసేన, బిజెపి కూటమి ఎన్నికల ముందు ఏవైతే హామీలు ఇచ్చారో అవన్నీ తూచా తప్పకుండ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రజల సంక్షేమమే సిఎం చంద్రబాబు లక్ష్యం - ఎంఎల్ఏ జయసూర్య







**పగిడ్యాల, జూలై 1,ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమమే సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో సోమవారం ఎంఎల్ఏ గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి చేతులమీదుగా ఎంపిడిఓ కవిరాజు ఎన్‌టిఆర్ బరోసా ఫించన్ పంపిణీ చేయించారు.ముందుగా పాలమర్రి వద్ద ఎంఎల్ఏ జయసూర్య, మాండ్ర శివానందరెడ్డికి టిడిపి నాయకులు ఘనస్వాతం పలికారు. పాలమర్రి నుండి ఎంపిడిఓ కార్యాలయంవరకు భారీర్యాలి నిర్వహించారు. సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపాటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంఎల్ఏ జయసూర్య మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద పీట వేస్తారనీ, ఇచ్చిన హామీలన్నీ చంద్రబాబు నెరవేరుస్తారన్నారు.ఎన్నిలక సందర్భంగా మేగా డిఎస్సీ, ల్యాండ్ టైటిల్‌రద్దు, రూ.3వేల ఫించన్ రూ.4వేలు, నైపుణ్యగలవారికి ప్రత్యేక శిక్షణ,పేదవారికి రూ.5లుకే అన్నం పెట్టే అన్నా క్యాంటిన్ ప్రారంభిస్తామనీ చెప్పిన మాట ప్రకారం ఆర్థిక సమస్యలుప్పటికీ అచరణలోపెట్టిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా పగిడ్యాల నుండి నందికొట్కూరుకు వెళ్లేరోడ్డు శిథిలావస్థకు చేరుకుందనీ, గత పాలకవర్గం రోడ్డుగురించి పట్టించుకునే పాపానపోలేదన్నారు. తాము ఇచ్చిన మాట ప్రకారం డబల్‌రోడ్డు వేస్తామనీ చెప్పామనీ, ఆర్అండ్‌బీ మంత్రి బిసి,జనార్థనరెడ్డితో మాండ్ర శివానందరెడ్డి మాట్లాడటంతో ప్రతిపాధనలు పంపినట్లు మంత్రి చెప్పారన్నారు.త్వరలోనే రోడ్డు ప్రారంభానికి భూమిపూజ చేయడం జరుగుతుందనీచెప్పడంతో ప్రజలు హర్షధ్వానాలు చేశారు. నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి మాండ్ర శివానందరెడ్డి నాయకత్వంలో జరుగుతుందన్నారు.నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పగిడ్యాల నుండి నందికొట్కూరు వెళ్లే రోడ్డు వేసిన అనంతరం అల్లూరుకు రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. పగిడ్యాలలో ఎంఎల్ఏకు మంచి మెజార్టీ ఇచ్చారనీ మీకు ఎల్లకాలం అల్లూరు కానీ నందికొట్కూరులో అందుబాటులో ఉంటాడనీ అలాంటి ఎంఎల్ఏనుప్రజలు ఎన్నుకొన్నారనీ మేము అందుబాటులోఉంటామన్నారు. సిఎం చంద్రబాబు సంపూర్ణసహకారం వుందనీ అభివృద్ధికిప్రాధాన్యత ఇస్తారనీ అందుకు సిఎంకు కృతజ్ఞతలనీ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. కెసి ఆయకట్టుకు రెండు కార్లు సాగునీరు అందించాలనీ మల్యాలముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వేసవి విద్యుత్ అంతరాయం లేకుండా పంటలకు సాగునీరు అందించేందుకుగాను తగిన చర్యలు తీసుకోవాలనీ మండలతెలుగుదేశం నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి, బొగ్గుల దామోదరెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, పుల్యాల వాసురెడ్డి కోరారగా స్పందించిన తగిన చర్యలుతీసుకుంటామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగేశ్వరావు, ఎంపిడిఓ కవిరాజు, ఏఇ వెంకటేశ్వర్లు, ఎపిఎం శ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి,టిడిపి నాయకులు సిరిగౌడు, డిగ్రీ గోకారి, బాబు, అవుల శ్రీనివాసులు, పాండు, పరమేష్, అంబటి శ్రీను ఎంఆర్‌పిఎస్ నాయకులు విజయుడు,తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కొత్త నేర చట్టాలుపై విద్యార్థులకు అవగాహన సదస్సు





**నందికొట్కూరు, జూలై 1,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 01.07.2024న నూతనంగా అమలులోకి వచ్చిన కొత్త నేర చట్టాలుపై విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం జిల్లా ఉన్నతాధికారుల ఆత్మకూరు డియస్పీ శ్రీనివాసరావు, పట్టణ సి.ఐ.జి.ప్రకాష్‌కుమార్, రూరల్ సి.ఐ.విజయ బాస్కర్ నూతన చట్టాలపై పలు అంశాలను, విద్యార్థుల భవిషత్తు గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత, ఐక్యూఏసి కో-ఆర్డీనేటర్ డా.బి.సరళాదేవి, అకడమిక్ కో-ఆర్డీనేటర్ డా.ఆర్.రఘుపతిరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**:-టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి**



**రచ్చుమర్రి(మంత్రాలయం), జూలై 1,ప్రభాతవార్త:** సార్వత్రి ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చినట్లు టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో లబ్ధిదారులకు నూతన పింఛన్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వా,తాతలకు,వికలాంగులకు రూ.4000 పింఛన్‌తో పాటు మూడునెలకు రూ.3000 కలిపి మొత్తం రూ.ఒక్కొక్కరికి రూ.7000 అందించడం జరిగిందన్నారు.అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.త్వరలోనే రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహులు,శివప్ప,మూలింటి నరసింహులు,బొజ్జప్ప,శ్రీనివాసులు, చిదానంద, వీరప్ప,ఉసేని, హనుమంతు,వెంకటరాముడు,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణి చేసిన టిడిపి యువ నాయకులు

**అవుకు, జూలై 1, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కొండమనాయుని పల్లి టిడిపి యువ నాయకులు సుబ్బయ్య, శ్రీరాంనాయక్, గొల్ల రమేష్ సోమవారం పెన్షన్లు పంపిణి చేశారు. ఈసందర బ్ంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఏర్పడిందని అన్నివర్గాల అభివృద్ధి లక్ష్యంగా టిడిపి, జనసేన, బిజెపి సంకీర్ణ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం సమానదృష్టితో చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ, చిన్నబాల సుంకన్న, వెంకటన్న,నాగేంద్రనాయక్, హరియాదవ్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్

**కర్నూలు హాస్పిటల్, జూలై 1, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల దన్వంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్స్ డే సెల బ్రెషన్స్ పురస్కరించుకొని కేక్ కట్‌చేసి పలువురు శుభాకాంక్షలు తెలుపుకోవడం శుభపరిణామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రబాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది సమయ పాలనలో ఉండాలని, సిబ్బంది 90 శాతం సిబ్బందితీరు మెరుగుపడిందని, మరియు 10 శాతం ఇంప్రూవ్ చేసుకోవాలనివారికి సూపరింటెండెంట్ తెలిపారు. ప్రజలు ఇచ్చే ట్యాక్స్ ద్వారా మనకు జీతాలు అందుతాయి. వారికి సరైనన్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో లెడిస్ స్టా ప్‌కు డైనింగ్ రూం, వాష్‌రూం కావాలని వారు అడిగారు. అనంతరం స్పందించిన త్వరలో అందుబాటులోకి తీసుకవస్తామని హామి ఇచ్చారు. ఆసుపత్రిలో ప్రతిఒక్కరు అంకితభావంతో పనిచేయాలని సిబ ్బందికి సూచించారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, ఎఆర్ఎంఓ డా.వెంకటరమణ, అడ్మిని స్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, అడ్మినిస్టేటివ్ అఫీసర్ శ్రీనివాసులు, అకౌంటెంట్ సావిత్రిబాయి. సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణకు చర్యలు

**ప్రతి శుక్రవారము నీటి తొట్టెలను ఖాళీ చేసి ఆరిన తర్వాత మరల నీరు నింపుకోవాలి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 01, ప్రభాతవార్త :** డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి శుక్రవారం నీటి తొట్టెలను శుభ్రం చేసి ఆరిన తర్వాత మళ్లీ నీరు నింపడం ద్వారా డెంగ్యూ వ్యాధిని ప్రాథమిక దశలో అరికట్టే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా తీసుకోవాల్సిన నివారణ చర్యలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు గాను ఇంటిలో ఉన్న నీటి నిల్వల మీద దోమలు గ్రుడ్లు పెట్టకుండా మూతలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండ జాగ్రత్త వహించాల న్నారు. నీటి తొట్టెలను ప్రతి శుక్రవారము ఖాళీ చేసి ఆరబెట్టి మరల నింపుకోవాలన్నారు. ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండీషనర్లు, ఫ్లవర్ వాజ్లు, జంతువులు, పక్షులు నీరు త్రాగటం కోసం ఉంచే తొట్టెలలోని నీటిని మూడు రోజులకొకసారి మారుస్తూ ఉండాలన్నారు. కుళాయిల వద్ద నీరు నిల్వ ఉంచకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల మీద మూతలు ఉంచాలన్నారు. డెంగ్యూ వ్యాధిని కల్గించు దోమ పగటిపూట మాత్రమే కుట్టుతాయని అందుకు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలని, నిదురించునపుడు దోమతెరలు ఉపయోగించాలన్నారు. దోమలు ఇంటిలోనికి రాకుండ కిటికీలు మరియు గుమ్మాల తలుపులకు జాలీలు బిగించాలన్నారు. డ్రెయిన్లలో అడ్డుగా వున్న వాటిని తొలగించి నీరు నిల్వ ఉండకుండా చూడడంతో పాటు దోమలు పుట్టకుండ, కుట్టకుండ పైన తెలిపిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వేగవంత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

**:- సబ్ కలెక్టర్/ఆర్డీఓ(ఇంచార్జ)హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి**



**ఆదోని,జూలై 1,ప్రభాతవార్త :** సమస్యల వేగవంత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్/ఆర్డీఓ(ఇంచార్ జ)హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాలయంలో పాల్గొని డివిజన్ నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథితో పాటు అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మళ్లీ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ మేరకు అధికారులందరు సీరియస్‌గా తీసుకుని గత స్పందన లాగిన్ ఐడీలతోనే ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఆన్‌లైన్ సిస్టంలో కూడా లాగిన్ అయ్యి ఫిర్యాదును నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందని ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని సూచించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి శేషయ్య,డిఎస్‌పి శివనారాయణస్వామి,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,డిఎల్‌పిఓ నూర్జహాన్,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,ఆర్టీఓ నాగేంద్ర,ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,సిడిపిఓ ఉమామహేశ్వరి,ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని చరిత్రలో నూతన అధ్యాయం..!



**ఆదోని,జూలై 1,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారుల ఇంటి వద్దకే నేరుగా వెళ్లి పెంచిన రూ.4వేలతో పాటు అదనంగా గడిచిన మూడు నెలలకు మరో రూ.3వేలు కలిపి మొత్తం రూ.7వేలు పెన్షన్ పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. నందికోట్కూరు అబ్జర్వర్,తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఏసి శ్రీకాంత్‌రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చౌదరిలు అన్నారు. మండల పరిధిలోని బసాపురం గ్రామంలో పెంచిన పెన్షన్ డబ్బును లబ్దిదారులకు పంపిణీ చేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే చౌకిమఠం వార్డులో ఎమ్మెల్యే పార్థసారథి చేతుల మీదుగా లబ్దిదారులకు పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సచివాలయ ఉద్యోగులు,గ్రామ,వార్డుల నందు స్థానిక నాయకులు పాల్గొని పించాన్‌ను లబ్దిదారులకు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు.

## పించన్ల పెంపు నిర్ణయం చారిత్రాత్మకం..

**:- పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు**



**తుగ్గలి,జూలై 1,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవ్వతాతలు, వికలాంగులు, వితంతువులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు నిర్ణయం ఒక చారిత్రాత్మకమని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం జొన్నగిరి, తుగ్గలిలో ఎన్‌టిఆర్ పించన్ల భరోసా కార్ యక్రమానికి హాజరై పించన్లను పంపిణీ చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు జొన్నగిరి స్థానిక టిడిపి నాయకులు సర్పంచ్ ఓబులేసు,బాలన్న,మాజీ ఎంపిపి గురుస్వామి,మిద్దె వెంకటేష్,రవి,హోటల్ మల్లి,లక్ష్మణస్వామి,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,కావలి అంజి,నారాయణస్వామిలు ఎమ్మెల్యేకు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సిఎం చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం లబ్దిదారులకు పించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పించన్ రూ.4వేలు ఏప్రిల్ నుంచి మూడు నెలల అరియర్స్ రూ.3వేలు కలిపి మొత్తం రూ.7వేలు ఒకటవ తేదీన సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే అందచేసి చరిత్ర పుట్టలో నిలిచిపోయారన్నారు. తనకు అండగా నిలిచిన మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మాజీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడుచౌదరి,ఎస్‌టి సెల్ జిల్లా నాయకులు వెంకటపతి,రామునాయక్, మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ,ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్,కొత్తూరు నాగరాజు,మాజీ ఎంపిపి చంద్రన్న,అప్ప వేణు,నిలా ప్రసాద్,మనోహర్‌తో పాటు ఎంపిడిఓ విజయలక్ష్మి,ఇంచార్ జ ఈఓఆర్‌డి గోపాల్,సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాటా మీద ఉండే ప్రభుత్వం టీడిపి - ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు. జూలై 01ప్రభాతవార్త :** రాష్ట్రంలో టీడిపి ప్రభుత్వం అంటే మాటా మీదా ఉండే ప్రభుత్వం అని అధికారం కోసం ప్రజలకు ఫించన్ పెంపు పేరు చేపి 5 ఏళ్ల తర్వుతా పెంచి చేశామని చేప్పకోనే వారికి ఈ 1వ తేదితో సమాధనం చేప్పమని శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా అవ్వా తాతల మొహంలో చిరునవ్వులు చూడాలి అనే ఉద్దేశంతో పెంచిన పెన్షన్లను వారికి అందజేశామని అన్నారు. పట్టణం, గ్రామాలలో ఉదయం నుండి ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు కాలనీల్లలో పెన్షన్లు పంఫిణి చేశారు. చెప్పిన మాటా ప్రకారంగా వృద్దులకు,3వేల నుండి 4వేలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 5వేల నుండి15వేలకు,మరియు కిడ్ని, కాలేయం, గుండె మార్పిడి చేయించకున్న వారికి 5వేల నుండి 10వేలకు పెంచిన పెన్షన్ లబ్ధిదారులకు వారి ఇళ్ల దగ్గరికి వెళ్లి పంపిణి చేశారు. పెన్షన్ పెంపుతో వాటిని ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేసిన పెన్షన్ దారులు టిడిపి నాయకులు, మునిసిపల్ అధికారలు పాల్గోన్నారు.

**KURNOOL MUNICIPAL CORPORATION**
**e-Procurement Notice**

**Tender Notice No.4-1 to 4-5/General Funds/EE&SE/Knl/24-25, dt.01-07-2024**
**(3 days short tender)**

| | |
|---|---|
| Name of the Scheme | General Funds (3 days short tender) |
| No of works | 05 |
| Bid document download starting date | 03/07/2024 at 5:30 P.M |
| Bid document download end date | 08/07/2024 at 4:00 P.M |
| Last Date & Time for receipt of Bids | 08/07/2024 at 5:00 P.M |
| Commercial Bid Opening Date | 08/07/2024 at 5:30 P.M |

Further details and Corrigendum can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.

Sd/-A.Bhargav Teja, I.A.S.,
Commissioner,
Kurnool Municipal Corporation,
Kurnool.

